
# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరిసిన సిద్దిపేట

## సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌లో అగ్రస్థానం

సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం



- సిద్దిపేట మున్సిపల్ కీర్తిలో మరో మైలురాయి
- సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, జనవరి 5 : స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సిద్దిపేట మెరిసింది. సిద్దిపేట అంటేనే అవార్డులు అని మరోసారి నిరూపించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌లో అగ్రస్థానంలో నిలిచింది. స్వచ్ఛతకు మారుపేరుగా నిలిచిన సిద్దిపేట మున్సిపాలిటీ పేరు లేకుండా అవార్డులు లేవు అనేది ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పిన మాటను మారోసారి నిరూపించింది. రాష్ట్రంలోనే అనేక మున్సిపాలిటీలకు చెత్త సేకరణ, తడి, పొడి చెత్తను వేరుచేయడం, చెత్త నుంచి సంపద సృష్టించడం.. చెత్తను ఒక ఆదాయ వనరుగా మార్చే స్వచ్ఛ బడిలాంటి అనేక ప్రత్యేకతలు కలిగిన సిద్దిపేట మున్సిపాలిటీ మరోసారి జాతీయస్థాయిలో తనసత్తాను చాటింది. జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ ఫీడ్‌బ్యాక్‌లో లక్ష పైచిలుకు జనాభా కలిగిన మున్సిపాలిటీల్లో అగ్రస్థానంలో నిలించింది. ఎమ్మెల్యే హరీశ్‌రావు పర్యవేక్షణలో చెత్తపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించి చైతన్యం చేయడం ద్వారా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సమన్వయంతో పని చేస్తూ ప్రజల భాగస్వామ్యంతో కూడిన పనితీరుకు ప్రశంసగా నిలిచిందని చెప్పవచ్చు.

### జాతీయ స్థాయిలో సత్తాచాటిన మన సిద్దిపేట

-సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దక్షిణ భారతదేశంలోనే సిద్దిపేట అగ్రస్థానంలో నిలిచింది. చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణల్లో సిద్దిపేట చేపట్టిన వినూత్న విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. సిద్దిపేటకు జాతీయస్థాయి అవార్డు రావడం ఎంతో గర్వకారణం. ఈ దిశగా సహకారం అందించిన పట్టణ ప్రజలు, కృషి చేసిన కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

# 100శాతం డాటా ఎంట్రీ పూర్తిచేయాలి




సంగారెడ్డిలో మాట్లాడూతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

- ఆపరేటర్లు తప్పు చేస్తే వెంటనే మార్చాలి
- తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయాలి
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 5 : జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ 100 శాతం పక్కాగా జరగాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాం తి అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుపై ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, టీంలీడర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో డాటా ఎంట్రీ చేయించాలని సూచించారు. ఆపరేటర్లు తప్పు చేస్తే మార్చాలని తెలిపారు. డాటా ఎంట్రీకి ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, టీంలీడర్ బాధ్యత వహించాలన్నారు. అంతకు ముందు ప్రజాపాలన దరఖాస్తుల్లోని అంశాలకు సంబంధించిన డాటా ఎంట్రీ ఏ విధంగా చేయాలన్న దానిపై మాస్టర్ ట్రైనర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

### డాటా ఎంట్రీ నమోదుపై ఒక రోజు శిక్షణ

మెదక్, జనవరి5 (నమస్తే తెలంగాణ) : ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని మెదక్ కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శుక్రవారం మెదక్ కలెక్టర్‌లో కంప్యూటర్ ఆపరేటర్లకు డాటా ఎంట్రీ నమోదుపై ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. మెదక్ మున్సిపాటిటీలో 55 బృందాలు, పంచాయతీల్లో 425 బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 319మంది ప్రభుత్వ డాటా ఎంట్రీ ఆపరేటర్లు, 16 ప్రైవేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొత్తంగా 480మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. ఈ నెల 17 వరకు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మెదక్ అదనపు కలెక్టర్ రమేశ్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ఈడీఎం సందీప్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

### ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా అప్‌లోడ్ చేయాలి

-సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట అర్బన్, జనవరి 5 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను ప్రతి ఆపరేటర్ జాగ్రత్తగా అప్‌లోడ్ చేయాలని సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీపై ఎంపిక చేసిన ఆపరేటర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గ్రామానికి ఒకరు, మున్సిపల్ వార్డుకు ఒకరు చొప్పున మొత్తం 552 మంది ఆపరేటర్లు, 26మంది మాస్టర్ ట్రైనర్స్ పని చేయనున్నారని కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, డీపీవో దేవకీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శివ్వంపేటలో ఎల్ ఈడీ లైట్లు ప్రారంభం



శివ్వంపేటలో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శివ్వంపేట, జనవరి 5: మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని నర్సాపూర్ ఎమ్మె ల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మెదక్ ఎంపీ నిధుల నుంచి రూ.10లక్షలు, ఎమ్మెల్యే నిధులు రూ.10లక్షలు మంజూరు కాగా, శుక్రవారం శివ్వంపేటలోని నర్సాపూర్–తూప్రాన్ ప్రధాన రహదారి డివైడర్ పై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్‌తో ఆమె ప్రారంభించారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు కృషిచేసిన జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తాను, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మన్సూర్, సర్పంచ్‌ల ఫోరం మం డల అధ్యక్షుడు లావణ్యా మాధవరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ రవి నాయక్, సర్పంచులు ఏనుగు సుధాకర్ రెడ్డి, సోము అశోక్, శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు, గ్రామకమిటీ అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ రామాగౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

ములుగు, జనవరి 5 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ములుగు ఎంపీపీ పెద్దబాల్ లావణ్యాఅంజన్‌గౌడ్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ లావణ్యాఅంజన్‌గౌడ్



# వర్షపు నీటిని ఒడిసి పడుదాం

- సిద్దిపేట జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ
- చిన్నకోడూరులో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సమావేశం

చిన్నకోడూరు, జనవరి 5 : భవిష్యత్ తరాలకు నీరు ప్రాణాధారం అని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరులో 'నీటిని ఆదా చేద్దామనే' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షపు నీటిని పొదుపు చేసినప్పుడే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వర్షపు నీరు వృథా పోకుండా వాగులపై చెక్ డ్యామ్‌లు నిర్మించారన్నారు. దీంతో రైతులకు ఎంతో మేలు జరుగుతున్నదన్నారు. మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. రైతులు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలు ఇంటి ఎదుట ఇంకుడు గుంతలు, ఉపాధి పనుల్లో నిరు నిల్వ ఉండే ఊట చెరువులను తవ్వుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ సుధీర్, రాణి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామునిఉమేశ్‌చంద్ర, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.




చిన్నకోడూరులో మాట్లాడుతున్న సిద్దిపటే జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ

# రైతుభరోసా డబ్బులు జమచేయాలి

- నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కౌడిపల్లి, జనవరి 5 : ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమచేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపూర్, తునికి, వెంకట్రావుపేట్, వెంకటాపూర్ ఆర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. వెంకట్రావుపేట్‌లో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీం, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ తారబాయి, ఎంపీటీసీ సాజిద్ పాషా, సర్పంచులు, పీఏసీఎస్ డైరెక్టర్ గాదె రాయగిరి, తునికి ఆలయ కమిటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ ప్రతాప్‌గౌడ్, ఆంజనేయులు, నర్సింహులు, రాజు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

### ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

శివ్వంపేట, జనవరి 5 : ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనను సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్‌చారితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేయాలన్నారు. భూ సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. మండలంలోని ఏదుల్లాపూర్, గంగాయిపల్లి, కొత్తపేట, బిక్యతండాల్లో ప్రజాపాలన నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో భారతి, ఎంపీవో తిరుపతిరెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



కౌడిపల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి